# తాగి నడిపితే జైలుకే...

**-ట్రాఫిక్ డీసీపీలు కె.రాహుల్ రెడ్డి ఐపీఎస్, వి.శ్రీనివాసులు**

**-241 మందిపై కేసు నమోదు**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఆగస్టు23:** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై మల్కాజ్‌గిరి కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈ నెల 16 నుంచి 22 వరకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో (డ్రంక్ అండ్ డ్రైవ్) మొత్తం 241 మంది మందుబాబులను పట్టుకున్నట్లు ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీలు) కె.రాహుల్ రెడ్డి ఐపీఎస్,వి.శ్రీనివాసులు తెలిపారు. **వాహనాల వివరాలు:** ద్విచక్ర వాహనాలు: 212 మూడు చక్రాల వాహనాలు: 08 నాలుగు చక్రాల వాహనాలు: 21 భారీ వాహనాలు: 00(పట్టుబడిన వారిలో అందరూ (241 మంది) పురుషులే కావడం గమనార్హం). **రక్తంలో ఆల్కహాల్ శాతం ఆధారంగా:** 36 200 ఎంజీ/100 ఎంఎల్: 218 మంది 201 300 ఎంజీ/100 ఎంఎల్: 19 మంది 300 ఎంజీ/100 ఎంఎల్ పైబడ: 04 మంది పట్టుబడిన వారందరినీ న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు డీసీపీలు వెల్లడించారు. 168 **కేసుల్లో తీర్పు ఒకరికి జైలు శిక్ష:** గత వారంలో కోర్టులో హాజరుపరిచిన కేసుల్లో మొత్తం 168 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారమయ్యాయి. అందులో ఒకరికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించగా, 20 మందికి సామాజిక సేవ శిక్షతో పాటు జరిమానా, 147 మందికి జరిమానా మాత్రమే విధించినట్లు అధికారులు తెలిపారు. **ప్రాణాలు తీస్తే బిఎన్ఎస్ సెక్షన్ 105 నమోదు:** మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) 2023 లోని సెక్షన్ 105 (హత్య నేరం కిందకు రాని సదోష నరహత్య) కింద కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ డీసీపీలు కె.రాహుల్ రెడ్డి ఐపీఎస్, వి.శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే గరిష్ఠంగా 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు జరిమానా పడే అవకాశం ఉంది. ప్రయాణికులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని డీసీపీ లు కోరారు.

# ఆపదలో బాసట: గుండె శస్త్రచికిత్స పొందుతున్న స్నేహితురాలికి 37,000 సాయం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 23:** ఆపదలో ఉన్న సహచరికి మేమున్నామంటూ బాసటగా నిలిచి 2009-10 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో పాటు చదువుకున్న పాము గౌతమి ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో గుండె శస్త్రచికిత్స (హార్ట్ ఆపరేషన్) పొందుతుండటంతో మిత్రులంతా ఒక్కటయ్యారు. కష్టసమయంలో తోడుగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని నిరూపిస్తూ, గౌతమి చికిత్స ఖర్చుల నిమిత్తం తమ బ్యాచ్ తరపున రూ. 37,000 ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, లింగన్న, చందర్, నవీన్, సంపత్, సందీప్ తదితరులు పాల్గొని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నేడే

- **ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**
- **ఎంపీడీవో సమావేశ మందిరంలో ఏర్పాట్లు పూర్తి**
- **హాజరుకావాలని తొర్రూర్ తహసిల్దార్ జి. శ్రీనివాస్ పిలుపు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఆగస్టు 23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం 9:30 గంటలకు తొర్రూర్ మండల కేంద్రంలో ప్రారంభం కానుంది. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా అందజేయనున్నారు. ఈ మేరకు తొర్రూర్ మండల తహసిల్దార్ జి. శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు మరియు మండల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. పంపిణీకి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.

# చౌటుప్పల్‌లో హత్య ఘటనపై పోలీసుల దర్యాప్తు

**పంతంగి చనగలగుట్ట వద్ద వ్యక్తి హత్య.. సంఘటనా స్థలంలో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ పరిశీలన**

**జి. మన్మధ కుమార్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్**



**తొలి అక్షరం/చౌటుప్పల్. ఆగష్టు 23:** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పంతంగి గ్రామంలోని చనగలగుట్ట వద్ద అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రాపోలు దానయ్య (36), తండ్రి లేట్ వెంకయ్య, వడ్డెర కులం, వ్యవసాయ వృత్తి, హత్యకు గురైనట్లు పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ కుమార్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించేందుకు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌కు సమాచారం అందించగా, వారు అక్కడికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాల సేకరణ చేపట్టారు. ఘటనకు సంబంధించి అనుమానితులు, సంబంధిత వ్యక్తులను పోలీసులు విచారిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, హత్యకు గల కారణాలు, నిందితుల వివరాలు తదితర అంశాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు

# చౌటుప్పల్ అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బొబ్బిళ్ళ మురళికి గురు పురస్కారం

**- పందల రాజు శ్రీ తిరునాల్ సురేష్ వర్మ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**



**తొలి అక్షరం/చౌటుప్పల్:ఆగష్టు 23:** శ్రీ మహాశాస్త్ర సేవా సంఘం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్టు 22న హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో నిర్వహించిన గురు పురస్కార అవార్డు మహోత్సవంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయం చౌటుప్పల్ వ్యవస్థాపక చైర్మన్ బొబ్బిళ్ళ మురళీ గురుస్వామికి ఉత్తమ గురు పురస్కారం లభించింది. శబరిమలలో వేంచేసి ఉన్న అయ్యప్ప వంశస్థులు పందల రాజు శ్రీ తిరునాల్ సురేష్ వర్మ చేతుల మీదుగా బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఈ పురస్కారాన్ని స్వీకరించారు. శ్రీ మహాశాస్త్ర సేవా సంఘం హైదరాబాద్ వ్యవస్థాపకులు శ్రీ సూదగాని రాజు గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలరాజు గురుస్వామి, శ్రీ ప్రదీప్ తంత్రి గురుస్వామి, శ్రీ తంగవేలు సంతోష్ గురుస్వామి, శ్రీ భరణి వెంకటేష్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 118 మంది గురుస్వాములకు గురు పురస్కారాలు, అన్నపూర్ణ అవార్డులు అందజేశారు. అయ్యప్ప స్వామి సేవలు, ధార్మిక కార్యక్రమాల్లో చేస్తున్న సేవలకు గుర్తింపుగా బొబ్బిళ్ళ మురళీ గురుస్వామికి ఈ పురస్కారం అందడం పట్ల అయ్యప్ప భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# అన్న ప్రసాదంపై దృష్టి సారింపజేయండి...






**లయన్స్ సేవా సంబరం వేడుకల్లో ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు**

**లయన్స్ కార్యక్రమాలను నాబార్డ్ తో సమన్వయం చేస్తా**

**చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్**


**మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు సైకిల్స్.. పంపిణీ**

**నేత్రపర్వంగా 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వి సర్వ్ నినాదంతో అవసరార్థులను ఆదుకుంటున్న లయన్స్ ఇకపై అన్న ప్రసాద వితరణ పై ప్రత్యేక దృష్టి లయన్స్ అంతర్జాతీయ డైరెక్టర్ ఘట్టమనేని బాపూరావు పిలుపునిచ్చారు. ఇప్పటికే మల్టిపుల్ స్థాయిలో 22 వాహనాల ద్వారా లక్షన్నర మందికి అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ప్రతి మనిషికి ఎన్ని అవసరాలు ఉన్నా ముఖ్యమైన అవసరం ఆహారం అన్నారు. వీలైనంతహంగర్ రిలీఫ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సమయపాలన పాటిస్తూ,నాణ్యత తో కూడిన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న 320 ఎఫ్ జిల్లా శాఖ ను ఆయన అభినందించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా 320ఎఫ్ 11వ ఇన్స్టాలేషన్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా లయన్స్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాబురావు నూతన లయన్స్ డైరెక్టరీని ఆవిష్కరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్ మాట్లాడుతూ...స్వచ్ఛందంగా సేవా భవంతు లైన్స్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను తమ నాబార్డ్ కార్యక్రమాలతో అనుసంధానం చేస్తూ నిర్వహిస్తామన్నారు. సుధాకర్ రెడ్డి నాయకత్వంలో లయన్స్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. రైతులకు,మహిళలకు చేయూతననందిశీచే కార్యక్రమాలను నాబార్డు చేపడుతుందని చెప్పారు. తాడూరి రేణుక శిష్య బృందం ప్రదర్శించిన స్వాగత నృత్యం,ఇతర సాంప్రదాయం నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జిల్లా ప్రథమ లయన్ లేడీ అనిత రెడ్డి అతిథులతో కలిసి జ్యోతి వెలిగించి సేవా సంబరాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన నాయకుల చే ప్రమాణస్వీకారం సందర్భంగా బెంగళూరు నుంచి విచ్చేసిన లయన్స్ పూర్వ డైరెక్టర్ వివి కృష్ణారెడ్డి,తనదైన శైలిలో పుట్ట హరి కిషన్ రెడ్డి,రేవూరి రమణారెడ్డి తదితర జిల్లా క్యాబినెట్ నాయకులతో ఆయన ప్రమాణం చేయించుచు ప్రతి క్లబ్ నుండి ఒక శాశ్వత సేవా ప్రాజెక్ట్ ఏర్పాటు చెసుకునే విధంగా జిల్లా క్యాబినెట్ కృషిచేయాలని అన్నారు. జిల్లా నాయకులకు అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంస పత్రములను పాము శ్రీనివాస్,చొప్పరి సోమయ్య,చంద్రగిరి ప్రసాద్,కటంగూరు రాంగోపాల్ రెడ్డి,డా. దివి అజిత్ కుమార్,బజాజ్ అందుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్యాట్ ఏరియా లీడర్ ఆవుల గోపాల్ రావ్,ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ దీపక్ బట్టచార్జీ,మల్టీపుల్ నాయకులు అమర్నాథ్ రావ్,రాజేంద్ర ప్రసాద్,తీగల మోహన్ రావ్,ఎస్ ఎన్ రెడ్డి,బసవేశ్వర్ రావ్,ప్రకాష్ రావ్,హరీష్ రెడ్డి,వివిధ జిల్లాల గవర్నర్లు,ఉప జిల్లా గవర్నర్ లు,పూర్వ జిల్లా గవర్నర్లు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఇన్స్టాలేషన్ వేడుకల్లో భాగంగా పెద్ద ఎత్తున 100 కుట్టు మిషన్ లు,2000 స్కూల్ బ్యాగ్స్,80 సైకిల్ లతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించి లబ్ధిదారులకు అందజేశారు. ఇన్సాలేషన్ కమిటీ చైర్మన్ గా.. పి డి జీ నడిపల్లి వెంకటేశ్వరరావు,చీఫ్ కోఆర్డినేటర్ గా ముచ్చ రాజిరెడ్డి వ్యవహరించగా,మాస్టర్ ఆఫ్ సర్మనీ లుగా పెండం వేణుమాధవ్,తిరునహరి నరేందర్ వ్యవహరించారు.

# మూసి పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య**




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 23:** రామన్నపేట మండలంలోని మూసి పరివాహక ప్రాంతానికి మూసీ నీటికి బదులుగా గోదావరి జలాలను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు ఆగస్టు 29 నుండి 30 వరకు జరిగే సిపిఎం పాదయాత్ర ఇందిరా పార్కు వద్ద మహాధర్నాల ను విజయవంతం చేయాలని కోరుతూ రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట మండలంలోని రైతులకు సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మూసీ నీటికి బదులుగా గోదావరి జలాలను అందించాలని,పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆగస్టు 29,30,31 తేదీలలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల సాధనకై జరిగే సిపిఎం జిల్లా పాదయాత్ర ఇందిరా పార్కు వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలని పాదయాత్రలో రైతులు, ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, అలాగే ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ శాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్ సిపిఎం గ్రామ శాఖ నాయకత్వం బండ జగన్మోహన్ రెడ్డి, నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్, గోగు లింగస్వామి,నాగటి ఉపేందర్, బోయిని రామచంద్రం, ఆవుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

